**Sakshi**

# 25 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు అనుమతి

## నీటి పారుదల శాఖ ఉత్తర్వులు

సాక్షి, హైదరాబాద్: నీటి పారుదల శాఖ పరిధిలోని వివిధ ప్రాజెక్టుల్లో పనిచేసేందుకు 25 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం నీటి పారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్‌కే జోషి ఉత్తర్వులిచ్చారు. మొత్తంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు–14, ఆఫీస్ సబార్డినేట్లు–9, ఇద్దరు డ్రైవర్లను ఔట్‌సోర్సింగ్ పద్ధతిన వచ్చే ఏడాది మార్చి కాలానికి నియమించుకోవాలని ఉత్తర్వుల్లో సూచించారు.